క్లుప్తంగా

ప్రారంభమైన సామాజిక పింఛన్ల పంపిణీ



తెనాలిఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా అందిస్తున్న సామాజిక పింఛన్లను శనివారం లబ్ధిదారులకు వార్డు వలంటీర్లు, సచివాలయ వెల్ఫేర్, సెక్రటరీలు అందజేశారు. ఉదయం నుంచే పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెనాలి పట్టణంలోని అన్ని వార్డుల్లో ఈ కార్యక్రమం కొనసాగింది. 24వ వార్డుకు చెందిన బులుసుపాలెం సీతారావమ్మ అనారోగ్యంతో రేపల్లెలో ఉన్న పెద్ద కుమారుడు ఇంటి వద్ద ఉంటుంది. విషయం తెలుసుకున్న వలంటీర్ టి.పరిమళ రేపల్లె వెళ్లి పింఛన్ అందజేశారు. అలాగే గాంధీనగర్‌కు చెందిన గండికోట సావిత్రికి వెల్ఫేర్ సెక్రటరీ ఆలపాటి హరిబాబు వృద్ధాప్య పింఛన్ అందజేశారు. చెంచుపేటకు షేక్ గౌస్యకు వికలాంగ పింఛన్‌ను ఎస్.ప్రసాదరావు అందజేశారు. చినరావూరుకు చెందిన ఇసుకపల్లి జోయల్‌కు వికలాంగ పింఛన్‌ను వలంటీర్లు పోతార్లంక దుర్గాభవానీ అందజేశారు.

ఫార్మస్యూటికల్ ఉత్పత్తులపై జాతీయ సదస్సు

తెనాలి: అజాదీకా అమృత్ మహోత్సవ్, ప్రధానమంత్రి జన ఔషధి పరియోజన పథకం సందర్భంగా 'యాక్సిసిబిలిటీ, అవైలబిలిటీ అండ్ అఫర్డబిలిటీ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ప్రొడక్ట్స్' అనే అంశంపై శనివారం స్థానిక ఏఎస్ఎన్ ఫార్మసీ కాలేజిలో జాతీయ సదస్సు నిర్వహించారు. పీఎంబీఐ ఆంధ్రప్రదేశ్ నోడల్ అధికారి డాక్టర్ అల్లు హరికృష్ణ, ఏపీ స్టేట్ ప్రాజెక్ట్ కో–ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.హేమంత్‌కుమార్‌లు తక్కువ ధరలో మందులు తయారీ విధానాన్ని, ప్రయోజనాలను తెలియజేశారు. కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటరమణ అధ్యక్షత వహించారు. ఇదే వేదికపై ఏపీటీఐ, ఐపీఏ–ఎస్ఎఫ్ ఏఎస్ఎన్ చాప్టర్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం జరిపారు. చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ పావనీ ప్రియాంక ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఏఎస్ఎన్ ఫార్మసీ కాలేజి ఎన్ఎస్ఎస్ యూనిట్, రెడ్‌క్రాస్ సంయుక్తంగా వైద్యశిబిరం నిర్వహించి 200 మందికి ఉచితంగా రక్తపరీక్షలు చేశారు.

భారతదేశ చరిత్రలో ఇదే ప్రథమం

- జగనన్న సురక్ష ప్రత్యేక శిబిరాల నందడి ఆరంభం
- తొలిగా 36, 37 వార్డులకు ఐలమ్మ రజకపార్కులో నిర్వహణ
- మొత్తం 313 మందికి సర్టిఫికెట్లు పంపిణీ
- ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్



సరస్వతి అనే మహిళకు ఆదాయ ధ్రువీకరణ పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి: వలంటీర్లు, గృహసారథులు ఇంటింటికీ వెళ్లి, అవసరాలను తెలుసుకుని అవసరమైన 11 రకాల సర్టిఫికెట్లను రోజుల వ్యవధిలోనే ప్రత్యేక శిబిరాల్లో అందించటం భారతావనిలో ఇదే ప్రథమమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ, ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ఇందుకు వేదికైందని చెప్పారు. జగనన్న సురక్షలో భాగంగా తొలి శిబిరాన్ని పట్టణ 36, 37 వార్డులకు ఐలమ్మ రజక పార్కులో శనివారం నిర్వహించారు. ప్రపథమంగా ఎం.సరస్వతికి ఆదాయ సర్టిఫికెట్‌ను అందజేశారు. రెండు వార్డులకు కలిపి 153 మందికి కుల ధ్రువీకరణ పత్రాలు, 131 మందికి ఆదాయ ధ్రువీకరణ, ఆరుగురికి ఫ్యామిలీ మెంబర్, ఒకరికి వివాహ ధ్రువీకరణ, 11 మందికి కొత్త బియ్యం కార్డులు, మరో 11 మందికి బియ్యం కార్డులో చేర్పులతో కలిపి మొత్తం 313 మందికి అవసరమైన సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ ఏదైనా కారణంగా సంక్షేమం అందకపోతే నమోదు చేసుకుని, సమస్యను పరిష్కరిస్తున్నామని తెలియజేశారు. బియ్యం కార్డు విభజన లేదనీ, కులంతో సహా వివిధ సర్టిఫికెట్లు లేవంటూ వస్తున్న ఫిర్యాదులను ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పరిగణనలోకి తీసుకుని, జగనన్న సురక్షను తీసుకొచ్చినట్టు వివరించారు. వార్డు కౌన్సిలరు మల్లెబోయిన సురేఖావాణి మాట్లాడుతూ జగనన్న సురక్ష తమ కుటుంబానికి ఎంతో మేలు చేసిందని, తన సోదరుడికి కుల ధృవీకరణ, వివాహ సర్టిపికెట్ ఎంతోకాలంగా రాలేదని, ప్రస్తుతం ఇదే వేదికపై అందుకోవటం సంతోషంగా ఉందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నసీమ్, మున్సిపల్ వైస్ చైర్మన్ అత్తోట నాగవేణి, మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు, ప్రోగ్రాం కన్వీనరు తాడిబోయిన రామయ్య మాట్లాడారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనూష, కౌన్సిలర్లు పేరం సంజీవరెడ్డి, యాతాటి అనిల్, వైసీపీ నేతలు మన్నవ ప్రభాకర్, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, దేసు శ్రీనివాసరావు, షేక్ మీరావలి, అరవపల్లి సిరికృష్ణ, మల్లెబోయిన రాము, కశెవరపు రమణ, గుర్రం హేమలత, రావి ప్రశాంతి, చింకా సురేష్, కుక్కల ముక్తేశ్వరరావు, పెచ్చింగ్ సుభాని పాల్గొన్నారు.

సంతృప్తిగా పథకాలు అందించడమే లక్ష్యం

కొల్లిపర: అర్హులైన వారందరికీ సంతృప్తి స్థాయిలో ప్రభుత్వ పథకాలు అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్యోద్దేశమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. మండలంలోని అన్నవరం, బొమ్మువానిపాలెం గ్రామాలలోని గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష పథకం క్యాంపును ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. సభకు మండల ప్రత్యేక అధికారి వై.నాగశేఖర్ అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో అన్నవరం గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 123 దరఖాస్తులు రాగా వాటిలో కుల ధ్రువీకరణకు 55, ఆదాయ ధ్రువీకరణకు 34, ఫ్యామిలీ నెంబరు కోసం 01, రేషన్ కార్డు కోసం 07, ఆధార్ 16 మందికి మొత్తం 113 మందికి ధ్రువపత్రాలు అందజేశారు. భూముల మ్యూటేషన్ 01, కౌలురైతు కార్డులు 6, మ్యారేజ్ సర్టిఫికెట్ 01, రేషన్ కార్డు 2 మొత్తం 10 మందికి ఆన్‌లైన్‌లో సర్వర్ సమస్య కారణంగా ఇవ్వలేక పోతున్నామని, వీరికి కూడా రెండు రోజులలో ధ్రువపత్రాలు అందజేస్తామని తెలిపారు. బొమ్ము్మవానిపాలెం గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 190 దరఖాస్తులు రాగా వాటిలో కుల ధ్రువీకరణకు 65, ఆదాయం కోసం 70, వన్ బీ, అడంగల్ 21, ఆధార్ 22 మందికి కలసి మొత్తం 178 మందికి ధ్రువపత్రాలు అందజేశారు. ఫ్యామిలీ మెంబర్ కోసం 02, రేషన్ కార్డులు 10 మందికి ఆన్‌లైన్‌లో సర్వర్ ప్రాబ్లం కారణంగా ఇవ్వలేకపోతున్నట్లు వీరికి కూడా రెండు రోజులలో అధికారలు ధ్రువపత్రాలు అందజేస్తారని తెలిపారు. సభ అనంతరం ఎమ్మెల్యే లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ భీమవరపు పద్మావతి, సర్పంచ్ తాత శ్రీలక్ష్మి, కొల్లి రజిని, ఎంపీటీసీ తుమాటి భీమారాణి, బొమ్ము శ్రీనివాసరెడ్డి, తోడేటి దాసు, తాత శ్రీనివాసరావు, అవుతు శేఖరరెడ్డి, కొల్లి రాఘవరెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీఓ వి.చంద్రమోహన్, తహసీల్దార్ జి.నాంచారయ్య, ఏడీఏ కె.వెంకటరావు, సీనియర్ అసిస్టెంట్ బి.మధుసూదనరెడ్డి పాల్గొన్నారు.

గోవులకు దాణా పంపిణీ

తెనాలిఅర్బన్: బీసీ సంక్షేమ సంఘం తెనాలి పట్టణ అధ్యక్షులు, వైఎస్సార్‌సీపీ నాయకులు కుర్రా శ్రీను జన్మదినాన్ని పురస్కరించుకుని షేక్ మీరావలి ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో బుర్రిపాలెం రోడ్డులోని గోశాలలోని గోవులకు బెల్లం, గడ్డిని శనివారం పెట్టారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాశం వెంకటేష్, అవుతు రాజశేఖర్‌రెడ్డి, షేక్ కాలేషా, ఎస్ఆర్‌కె శర్మ, కె.రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ

తెనాలిఅర్బన్: వాసవీ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం పేదల మహిళలకు వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వెనుక ఉన్న గీతా మందిరంలో చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాస్కరుని శివప్రసాద్, బొడ్డు శ్రీనివాసరావు, ఆర్.మురళీకృష్ణ, జాలాది రుక్కాబాయి, కాజా పద్మజాకుమారి, పెద్దమల్ల పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

డెంగీ పట్ల అప్రమత్తంగా ఉండండి

తెనాలిఅర్బన్: డెంగీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ షేక్ బీబీజాన్ సూచించారు. ఫైలేరియా, మలేరియా విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో డెంగీ నివారణ మాసోత్సవాల ర్యాలీని నందులపేటలో శనివారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. తెనాలి పట్టణ మలేరియా సబ్‌యూనిట్ అధికారి ఉమాకాంత్ ఉన్నారు.

రూ.25కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ

గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే శివకుమార్



లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

తెనాలిటౌన్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా నందివెలుగు గ్రామంలో లబ్ధిదారులకు రూ.25కోట్లు బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ తెలిపారు. రూరల్ మండలం నందివెలుగు గ్రామంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అయిదో రోజు నిర్వహించారు. అధికారులు, వలంటీర్లు, సచివాలయ, పంచాయతీ సిబ్బందితో కలసి ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, మురుగు కాల్వల ఏర్పాటు గురించి ప్రజలకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సచివాలయాలకు మంజూరయ్యే రూ.40లక్షల నిధులతో గ్రామంలో రోడ్లు, మౌలిక సదుపాయాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, సర్పంచ్ డి.పవన్‌కుమార్, ఎంపీటీసీ షేక్ షిలార్ జానీ, సొసైటీ చైర్మన్ తోటకూర వసంతరావు, మాజీ చైర్మన్ సుబ్రమణ్యం, పంచాయతీ కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, వైఎస్సార్‌సీపీ నాయకులు వేముల మహేష్, బొంతు నరేంద్రరెడ్డి, తన్నీరు వెంకటేశ్వరరావు, బెజ్జం బాజీ, మంగా చిట్టిబాబు, శివనాగేశ్వరరావు, కసుకుర్తి దానియేలు, కమాదులు స్వామి, చీదల శాంతిరాజు, డి.దుర్గాప్రసాద్, పానకాలు, రాజగోపాలరావు, ఎలక్ట్రికల్ ఏఈ వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు, రోగుల మధ్య సత్సంబంధాలు అవసరం

సత్కార సభలో సీనియర్ వైద్యులు



వైద్యులతో దిలీప్‌రాజా

తెనాలి: వైద్యుల దినోత్సవం స్ఫూర్తిగా రోగులు, వైద్యుల మధ్య సత్సంబంధాలు ఉండాలని మా–ఏపీ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యుల దినోత్సవంలో పలువురు వైద్య ప్రముఖులు అభిప్రాయపడ్డారు. వైద్యులు కూడా ఆత్మావలోకనం చేసుకుని సమర్థవంతంగా సేవలను అందించాలని సూచించారు. మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ (మా–ఏపీ) ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఇక్కడి రత్న పార్ప్యాన్ కల్యాణమండపంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. మా–ఏపీ వ్యవస్థాపకుడు, సినీదర్శకుడు దిలీప్‌రాజా ఉత్తమ సేవల నందిస్తున్న తొమ్మిది మంది ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులను సత్కరించారు. సత్కారగ్రహీతల్లో ఒకరైన డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి మాట్లాడుతూ వైద్యరంగంలో వచ్చిన ఎన్నో ఆవిష్కరణలు రోగులకు ఉపకరిస్తున్నాయని చెప్పారు. ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ విజయలక్ష్మి తన ప్రసంగంలో రోగికి వైద్యుడిపై నమ్మకం ఉండాలనీ, దురదృష్టవశాత్తు అది తగ్గిపోతోందని అన్నారు. జిల్లా ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలను అందిస్తున్నామని చెప్పారు. సీనియర్ వైద్యురాలు డాక్టర్ తాడిబోయిన మస్తానమ్మ మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తీసుకొచ్చిన 'ఆరోగ్యశ్రీ'తో ఎందరో రోగులు ఇప్పటికీ మెరుగైన వైద్యం అందుకుంటున్నారని అన్నారు. సీనియర్ వైద్యుడు డాక్టర్ చందు సాంబశివుడు, మరో సీనియర్ డాక్టర్ భీమవరపు సాంబిరెడ్డి మాట్లాడారు. ప్రభుత్వ వైద్యులు డాక్టర్ జీవనలత, డాక్టర్ వినీల్, ప్రైవేటు వైద్యుడు డాక్టర్ ఆలపాటి సుధీర్ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. మిలటరీ ప్రసాద్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో..

రెడ్‌క్రాస్, తెనాలి ఆధ్వర్యంలో శనివారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. హ్యాపీ హాస్పటల్స్‌లో జరిగిన వేడుకలో కేక్ కట్‌చేసి పలువురు వైద్యప్రముఖులను సత్కరించారు. రెడ్‌క్రాస్ తెనాలి చైర్‌పర్సన్ ముమ్మనేని భానుమతి అధ్యక్షత వహించారు. డాక్టర్ ఉప్పలపాటి నారాయణస్వామి, డాక్టర్ మహేష్, డాక్టర్ ఉప్పలపాటి పావనీ ప్రియాంక, డాక్టర్ నరేంద్ర, డాక్టర్ వూరు శ్రీకాంత్, డాక్టర్ శిల్ప, డాక్టర్ పి.అరుణ్‌తేజ్, హిమనిని సత్కరించారు. ఉదయభాస్కర్, నందకుమార్, జానకి, పూజిత, సాంబయ్య, కేవీ సత్యనారాయణ, డాక్టర్ ఉష, డాక్టర్ ధనుంజయ్, రెడ్‌క్రాస్ కోశాధికారి నాళం శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.